హరీష్‌రావు పరామర్శ

జూలూరుపాడు, డిసెంబర్ 27: మండలంలోని మాచినేనిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. గిరిబాబును మాజీ మంత్రి హరీష్‌రావు శుక్రవారం ఫోన్‌లో పరామర్శించి సంతాపం, సానుభూతి తెలిపారు.

సింగరేణి ఏరియా జీఎంకు సన్మానం

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 27: సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎంగా ఇటీవల నియమితులైన ఈసం కృష్ణయ్యను ఆయన కార్యాలయంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నర్సింహారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నిరుద్యోగ యువత జీవనోపాధికి చొరవ చూపాలని కోరారు.

కళాకారుడు రవిప్రసాద్‌కు సన్మానం, అవార్డు అందజేత

రవిప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ బాధ్యులు

బూర్గంపహాడ్, డిసెంబర్ 27: బూర్గంపహాడ్ అంబేద్కర్ కాలనీకి చెందిన కళాకారుడు తోకల రవిప్రసాద్‌ను ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఆధ్వర్యంలో సత్కరించి అవార్డును అందజేశారు. శుక్రవారం సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఐదు జిల్లాల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను సన్మానించి అవార్డు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి చేతులమీదుగా తోకల రవిప్రసాద్‌ను సన్మానించి అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలకు చెందిన ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd., Kothagudcm Branch Rep. by its Branch it is stated that **Syed Irian,** s/o Babry, aged: 33 years; Occ: Cooli; R/o H.No.20-4- 111, Hamali colony, Palvoncha town and mandal, Bhadradri Kothagudem district, is creating mortgage against his property shown below as surety for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 7 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building with a plinth area of 393.3 Sq.feet and ACC House with a plinth area of 230 Sq.feet in the house site of an extent of 171.87 sq.yards, bearing H.No.20-4- 111, Hamali colony, Palvoncha town and mandal, Bhadradri Kothagudem district bounded by: **East** : Municipal Road, **West** : House of Syed Sulthana, **North** : House of Asifa, **South** : Municipal Road

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :27.12.2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd.. Kothagudcm Branch Rep. by its Branch it is stated that **Vallala Hanumantha Rao,** s/o Ramurthy, aged: 50 years; Occ: Private employee; R/o H.No,4-2-1/6, Gajularajam basthi, Kothagudem town and mandal, Bhadradri Kothagudem district, is creating mortgage against his property shown below as surety for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 7 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

ACC House with a plinth area of 480 Sq.feet in the house site of an extent of 134.1 sq.yards, in Sy.No.143 bearing H.No.4-2-1/6, Gajularajam basthi, Kothagudem town and mandal, Bhadradri Kothagudem district bounded by: **North:** Bala Krishna, **South :** Parvathi Hari, **East:** MCC Road, **West:** Vikram

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :27.12.2024



మణుగూరు టౌన్: మాట్లాడుతున్న వెలగపల్లి జాన్, జూలూరుపాడు: అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం ఉంచిన జేఏసీ నాయకులు, కార్మికులు, టేకులపల్లిలో..

దమ్మపేటలో..

ములకలపల్లి: దీక్ష చేస్తున్న పంచాయతీ కార్మికులు

సంఘటిత పోరు.. 'సమ్మె'ట పోటు..

చాలీచాలని వేతనాలతో బతుకు భారంగా నెట్టుకొస్తున్న పంచాయతీ కార్మికులకు ఆదుకుంటామంటూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. వారి సర్వీసును క్రమబద్ధీకరిస్తామని, వేతనాలను పెంచుతామని ఊరించింది. ఎన్నికల్లో గెలిచి, గద్దెనెక్కాక.. ఈ హామీలను గాలికొదిలేసింది. తమను కాంగ్రెస్ సర్కారు ఇలా దగా చేయడంపై పంచాయతీ కార్మికులు ధర్మాగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్కువ వేతనాలతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నదంటూ ఆవేదనతో రగిలిపోతున్నారు. పంచాయతీ కార్మికులందరినీ ఈ ఆగ్రహం.. ఈ ఆవేదన.. సంఘటిత శక్తిగా మార్చింది. వారు ఇప్పుడు కాంగ్రెస్ సర్కారుపై 'సమ్మె'ట పోటు వేస్తున్నారు. సంఘటిత పోరు సాగిస్తున్నారు. వేతనాలను పెంచాలని, వెట్టి చాకిరీ (పని భారం) తొలగించాలని, వేతన బకాయిలను చెల్లించాలని, సర్వీసును క్రమబద్ధీకరించాలని, ప్రమాద బీమా కల్పించాలని, మెరుగైన ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ నెల 27, 28 తేదీల్లో టోకెన్ సమ్మెకు దిగారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే.. త్వరలోనే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. టోకెన్ సమ్మె తొలి రోజున పంచాయతీ కార్మికులు.. ప్రభుత్వానికి నిరసన తెలిపారు. వీరి ధర్మ పోరాటానికి వివిధ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. 'అదరొద్దు.. బెదరొద్దు. ముందుకు సాగండి.. మున్ముందుకు సాగండి. మీతోనే.. మీ వెంటే మేమున్నాం' అంటూ, పంచాయతీ కార్మికులకు ధైర్యం చెబుతున్నారు.

- 'నమస్తే' నెట్‌వర్క్

బూర్గంపహాడ్: సమ్మెకు మద్దతు పలుకుతున్న సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

అశ్వాపురం: మాట్లాడుతున్న కమటం వెంకటేశ్వరరావు

అశ్వారావుపేట టౌన్: సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు, దుమ్ముగూడెం: దీక్ష చేస్తున్న పంచాయతీ కార్మికులు, భద్రాచలం: మాట్లాడుతున్న ఏజే రమేశ్

హామీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న అన్నవరపు కనకయ్య

ములకలపల్లి, డిసెంబర్ 27: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. ములకలపల్లిలో శుక్రవారం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు షరతులు లేకుండా నూటికి నూరుశాతం రుణమాఫీ చేయాలని, రైతుభరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. గురుకులాల సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు మాలోతు రావూ జా, నిమ్మల మధు, కీసరి వెంకట్రావు, లక్ష్మినర్సయ్య, అమల తదితరులు పాల్గొన్నారు.

పిచ్చయ్య మృతి పట్ల బీఆర్ఎస్ సంతాపం

మణుగూరు టౌన్, డిసెంబర్ 27: మండలంలోని తిర్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ తిర్లాపురం గ్రామ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్వరరావు తండ్రి పిచ్చయ్య శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, బీఆర్ఎస్ నాయకులు తిర్లాపురం వెళ్లి పిచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో పట్టణ, మండల కన్వీనర్‌లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, కో కన్వీనర్లు బొలిశెట్టి నవీన్, నాయకులు నూకారపు రమేశ్, ముత్యం బాబు, ఆవుల నర్సింహారావు, గువ్వా రాంబాబు, ఎడవల్లి వెంకటయ్య, ముద్దగల కృష్ణ, అక్కి, కటకం గణేశ్, నర్సింహారావు, ఉప్పుతల రామారావు, నర్సింహారావు, వెంకన్న తదితరులు ఉన్నారు.

ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి శూన్యం

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఉద్యమాలు
సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలం, డిసెంబర్ 27: ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి శూన్యమని, వారి వల్ల ఎలాంటి ఉపయోగంలేదని, ఏడాదికాలంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా జిల్లా పరిస్థితి తయారైందని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం శుక్రవారం తొలిసారిగా భద్రాచలం పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక చందర్‌రావు భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ధికి రాజీలేని పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా మూడవ మహాసభ తీర్మానం చేసిందని, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా ఉద్యమించేలా పార్టీ సిద్ధమని అన్నారు. భద్రాద్రి అభివృద్ధికి ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. అసంపూర్తిగా పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లు నత్తనడకన నిర్మాణాలు సాగుతున్నాయని, ఇందిరమ్మ సర్వే అందరికీ అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. స్థానికంగా నీటివనరులను సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాల్సిన పాలకులు ఈ ప్రాంతాన్ని ఎండగట్టి మన నీటిని పక్క జిల్లాలకు తరలించడం సరైందికాదని విమర్శించారు. సీతారామప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులు నష్టపోతే ఆ నీళ్లను వేరే జిల్లాకు తరలించి చప్పట్లు కొట్టుకోవడం జిల్లా ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఇక్కడ లభించే సహజవనరులతో మొదటి ప్రాధాన్యత ఈ జిల్లాకే దక్కాలని, లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధమని హెచ్చరించారు. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలు తెలంగాణకు తీసుకువస్తామని పార్లమెంట్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకుని ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలిపేలా అన్ని పక్షాలను కలుపుకుని ప్రభుత్వ పెద్దలు ఉద్యమానికి ముందుకురావాలన్నారు. సమావేశంలో నాయకులు ఎంబీ.నర్సారెడ్డి, గడ్డం స్వామి, బండారు శరత్‌బాబు, సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారెల్లి సంతోశ్‌కుమార్, డీ.సీతాలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

క్షయను నిర్మూలించేందుకే 'నిక్షయ్ షివిర్'

పర్ణశాల, డిసెంబర్ 27: దేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న 'నిక్షయ్ షివిర్'లో భాగంగా దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, మంగవాయి బాడవ ఆరోగ్య ఉపకేంద్రం గ్రామాల ప్రజలకు బైరాగులపాడులో డాక్టర్ పుల్లారెడ్డి సమక్షంలో శుక్రవారం క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలు ఉన్నాయని, అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని అన్నారు. టీబీ అనుమానితులు అయిన 41 మందికి పోర్టబుల్ ఎక్స్‌రే మిషన్ ద్వారా అక్కడికక్కడే ఎక్స్‌రే తీశారు. 33 మందికి తేమడ సాంపిల్స్ తీసి టెస్టింగ్ చేశారు. కార్యక్రమంలో పీపీఎం కో ఆర్డినేటర్ సోమయ్య, ఎస్టీఎస్ రాజు, హెల్త్ అసిస్టెంట్ దర్మయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 27: క్షయ వ్యాధి(టీబీ)పై మండలంలోని కొమరారం, పోలారం తదితర గ్రామాల్లో డాక్టర్ లోహిత శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం రోగులకు పరీక్షలు నిర్వహించి నమూనాలను సేకరించారు. అనంతరం రోగులకు పరీక్షలు నిర్వహించి నమూనాలను సేకరించారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్ణశాల: రోగులకు ఎక్స్‌రే తీస్తున్న వైద్యులు

గుంతలమయంగా బీటీ రోడ్డు

చండ్రుగొండ, డిసెంబర్ 27: చండ్రుగొండ-సీతాయిగూడెం బీటీ రోడ్డు మొత్తం గుంతలమయంగా మారడంతో వాహన చోదకులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట, ములకలపల్లి మండలాలకు వెళ్లేందుకు కూడా ఇదే దారి. నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. ఈ రోడ్డుపై గుంతల విషయాన్ని అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఇక్కడి ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గుంతలమయంగా మారిన చండ్రుగొండ-సీతాయిగూడెం బీటీ రోడ్డు

అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యపు రాసులు

మణుగూరు టౌన్, డిసెంబర్ 27: మండలంలోని కొత్త కొండాపురంలోగల ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు అవలంభిస్తున్న తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులను పట్టించుకునే వారే కరువయ్యారు. 25 రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని అధికారులు పట్టించుకున్న దాఖలాలే లేవు. రోజుకు ఒకటి రెండు లారీలు తప్ప ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితులు లేవు. కొత్త కొండాపురం ప్రాంతంలో ఉన్న కొనుగోలు కేంద్రం వద్ద 5వేలకు పైగా బస్తాలు ధాన్యం ఉన్న నేటికీ ఎత్తని పరిస్థితి. హమాలీలు కూడా చేతివాటం చూపెడుతున్నారు. సొసైటీ అధికారుల పనితీరు చాలా ఇబ్బందికరంగా మారిందని రైతులు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు.

బేతంపూడి దర్గా ఉర్సు ప్రారంభం

గంధం ర్యాలీలో భక్తులు

టేకులపల్లి, డిసెంబర్ 27: మండలంలోని బేతంపూడి హజరత్ సయ్యద్ జమాలుద్దీన్ బీహారి బాబా ఉర్సు షరీఫ్ శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. కొత్తగూడెం సూపర్ బజార్‌లోని మాలిక్ పాన్ షాప్ నుంచి బేతంపూడి దర్గా వరకు గంధం ర్యాలీ సాగింది. దర్గాలో గంధాన్ని సమర్పించడంతో ఉర్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలునాయక్, భక్తులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి

కొత్తగూడెం టౌన్: సంతాపం తెలుపుతున్న న్యాయవాదులు

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. నివాళులర్పించిన వారిలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

- నమస్తే నెట్‌వర్క్

రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 27: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

రామయ్యను దర్శించుకున్న బీహార్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ

భద్రాచలం, డిసెంబర్ 27: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని బీహార్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ (ఐఏఎస్) ఎన్.విజయలక్ష్మి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద, గర్భగుడిలో స్వామివారికి పూజలు చేయగా అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

కార్మికులు భద్రతా నియమాలు పాటించాలి

మాట్లాడుతున్న భద్రాచలం ఎంవీఐ వెంకటపుల్లయ్య

బూర్గంపహాడ్, డిసెంబర్ 27: ప్రతి కార్మికుడు భద్రతా నియమాలు పాటించాలని భద్రాచలం ఎంవీఐ సంగెం వెంకటపుల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సారపాక ఐటీసీ పీఎస్‌పీడీలోని రా మెటీరియల్ సీసీఏ కార్యాలయం వద్ద కార్మికులకు భద్రతా నియమాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మనిషి ప్రాణం ఎంతో విలువైనదని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవర్లు భద్రత నియమాలు పాటించాలని, అప్పుడే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. తొలుత కార్మికులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రా మెటీరియల్ కార్మికులు, ఉద్యోగులు, ఐటీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపటి నుంచి నెహ్రూ క్రికెట్ కప్ పోటీలు

మాట్లాడుతున్న నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ల బాలయోగి

భద్రాచలం, డిసెంబర్ 27: నెహ్రూ క్రికెట్ కప్ పోటీలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నెహ్రూకప్ వ్యవస్థాపకులు తోటమళ్ల బాలయోగి అన్నారు. శుక్రవారం కళాశాల క్రీడా మైదానంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెహ్రూ కప్ మూడు దశాబ్దాలుగా ఏజెన్సీ మండలమైన భద్రాచలంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం భారత మహిళ అండర్-19 జట్టులో ఆడుతున్న గొంగడి త్రిష, హైదరాబాద్ హెచ్‌సీఏ జట్టుకు ఎంపికైన విద్వాన్ నెహ్రూ కప్ నుంచి స్ఫూర్తి పొందారని గుర్తు చేశారు. సమావేశంలో కప్ గౌరవ సలహాదారులు అజీమ్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్‌కే సలీం, టోర్నమెంట్ అధ్యక్షుడు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షుడు గుమ్మలూరి శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తోటమళ్ల సురేశ్‌బాబు, విద్యాసాగర్, పూనెం ప్రదీప్‌కుమార్, కిశోర్ పాల్గొన్నారు.

అతి వేగంతో లారీ బోల్తా

టేకులపల్లి, డిసెంబర్ 27: అతి వేగంతో వెళ్తున్న లారీ, బ్రిడ్జిపై అదుపుతప్పి బోల్తాపడింది. మండలంలోని తడికలపూడి రైల్వే వ్యాగన్ స్టేషన్ వచ్చిన బొగ్గు లోడ్‌తో టేకులపల్లి వైపు వేగంగా వెళ్తున్న లారీ, తడికిలపూడి రోడ్డులోని రాళ్ళవాగు బ్రిడ్జి మీద అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్‌కి స్వల్ప గాయాలయ్యాయి.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.